నేడు సీపీఐ(ఎం) నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాలలో ఈ నెల 30న సీపీఐ(ఎం) నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని లక్ష్మి పాపిరెడ్డి గార్డెన్ లో ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల పార్టీ శాఖ కార్యదర్శులు, సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై క్లాసులను జయప్రదం చేయాలని కోరారు.

2న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జులై 2న ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏ. చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

విద్యా హక్కు చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యా హక్కు చట్టం 2009-అమైండ్ మెంట్ 121 యాక్ట్ ప్రకారం విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లను నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న ప్రతి ప్రయివేటు పాఠశాలల్లో అమలు చేసే విధంగా తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ , మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ, డోల్ దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్గ యాదయ్య, యడవల్లి శ్రీనివాస్, అందుగుల ఆనంద్, నారపాక లక్ష్మణ్, బచ్చలికూరి అంజయ్య, తదితరులు ఉన్నారు.

ధరణి సమస్యలకు సత్వర పరిష్కారం

- వచ్చే శనివారం వరకు అన్ని సమస్యలు పరిష్కరించాలి
- నల్లగొండ్ల కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ధరణి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కస్తామని, క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీసీఎల్ఏ ఇన్‌చార్జ్ నవీన్ మిట్టల్ కు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్లో ధరణి సమస్యలు, పరిష్కా రాలపై రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిసిఎల్ఏ ఇన్‌చార్జ్ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పగా ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలుపగా నల్గొండ జిల్లాలో మండలాల వారీగా గ్రామాల వారీగా ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపు తున్నామని, త్వరలోనే జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్య లను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లాలో ఉన్న ఆర్డీవోలు, ఎమ్మా ర్వోలతో కలెక్టర్ సి.నారాయణరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వచ్చే వారాన్ని ధరణి వారంగా భావించి ధరణి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంప్రదించాలని, వీలైనంత తొందరగా పెండింగ్ లేకుండా చూసుకోవాలని, వీటిలో కోర్టు కేసులు, నాలా కేసులు, పిఓబి కేసులు, రివర్స్ బ్యాక్ కేసులు అన్నింటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేషన్ అధికారి మోతిలాల్, కలెక్టరేట్లోని రెవెన్యూ విభాగానికి చెందిన వివిధ శాఖల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

యథావిధిగా సోమవారం నుండి జిల్లా స్థాయి ప్రజావాణి

విద్య, వైద్యం, అత్యవసర అంశాల ఫిర్యాదులనే అందించాలి
కలెక్టర్ సి .నారాయణరెడ్డి

తదుపరి వచ్చే సోమవారం నుండి జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చి ఫిర్యాదులు సమర్పించాలనుకొనే పిర్యాదుదారులు సంబంధిత మండలాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనే ఫిర్యాదులు సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారం కావాలన్న ఉద్దేశ్యంతో గత సోమవారం మొదటిసారిగా మండల స్థాయి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టం చేసేందుకు ఈ వారం సైతం మండల స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా ప్రజావాణిలో విద్య, వైద్యం, అత్యవసర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించాలని కోరారు.

సింగరేణి ప్రయివేటీకరణను ఆపాలి

- అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- విలేకర్ల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



సింగరేణి ప్రయివేటీకరణను వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అలా చేస్తే వేలాది కార్మిక కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా సింగరేణి కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించాలని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపించి అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. పెట్టుబడిదారులకు వత్తాసు పలికే విధంగా ప్రధాని మోడీ విధానాలు ఉన్నాయని విమర్శించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సింగరేణి కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రయివేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారీ ఐలయ్య సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, నాయకులు పగిడోజు రామ్మూర్తి, చిరుమల్ల బిక్షం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టేల తండాకు నూతన పైపు లైన్ ఏర్పాటు

- స్పందించిన మిషన్ భగీరథ ఏఈ
- రెండు రోజుల్లో తాగునీళ్లు
- నవతెలంగాణ ఎఫెక్ట్...



నవతెలంగాణ -పెద్దవూర

ఈ నెల 22 న నవతెలంగాణ లో బెట్టేల తండాలో ఇంటింటికి రాని భగీరద నీళ్లు అనే కథనానికి మిషన్ భగీరద అధికారులు స్పందించారు. మూడు రోజుల నుంచి బెట్టేల తండాకు వచ్చే పైపు లైన్ వెంట వున్న గ్రామాల్లోని ట్యాంక్‌లను పరిశీలించగా మండలం లోని ఊరబావి తాండ జంక్షన్ వద్ద పైపు వంగిపోయి ఉండడం తో బట్టేలా తండాకు నీళ్ల రాడం లేదని మిషన్ భగీరథ ఏఈ పంకజ్ కుమార్ శనివారం నవతెలంగాణ తో ఫోన్లో మాట్లాడారు. జంక్షన్ వద్ద నుంచి నూతనంగా పైపు లైన్ వేస్తున్నామని తెలిపారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా నూతన పైపు లైన్ వేస్తున్నారు. రెండు రోజుల్లో బెట్టేల తండా కు పూర్తి స్థాయిలో తాగునీటిని అదిస్తున్నట్లు నవతెలంగాణ తో తెలిపారు.నవతెలంగాణ లో వార్త వచ్చినప్పటి నుంచి నాలుగు రోజులు పైపు లైన్ పరిశీలించగా రెండు రోజుల క్రితం ఊరబావి తండా జంక్షన్ వద్ద పైపు డామేజ్ అయినట్లు తెలిసిందని అన్నారు. వెంటనే నూతన పైపు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

కార్మికులకిచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్షీనారాయణ

నవతెలంగాణ-పెదవూర



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఆ సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేస్తామని, అర్హత కలిగిన రంగాలలో కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా కార్మికుల హామీల గురించి ఆలోచించే పరిస్థితి లేదని విమర్శించారు. హమాలీలకు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ,ప్రభుత్వ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల సమన్వయ కమిటీని 21 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ఎస్‌కె.బషీర్, సభ్యులుగా లింగంపల్లి వెంకటమ్మ, సత్తెమ్మ, ప్రభాకర్, వెంకన్న, మల్లేష్, లచ్చు, అంజి, ఎండి నూర్జహాన్, సిహెచ్ దుర్గయ్య, నాగమణి, దుబ్బ కృష్ణ, అనురాధ, తరిబిక్షం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, డీవైఎఫ్ఐ మండల నాయకులు తరి రామకృష్ణ, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

భూతం ముత్యాలుకు డాక్టరేట్

నవతెలంగాణ-నాంపల్లి



ప్రముఖ కవి, రచయిత భూతం ముత్యాలుకు కథ, నవల, కవిత్వం, వ్యాసాలు, సాహితీ రంగంలో తను చేసిన విశేష కృషికి గాను తమిళనాడులోని హోసూర్ కు చెందిన ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ వేదిక్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆయన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. శనివారం తమిళనాడులోని హొసూర్ లో జరిగిన డాక్టరేట్ ల ప్రదనోత్సవ కార్యక్రమం ప్రముఖులు కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఫౌండర్ వి బాబు విజయన్, ఐఎన్‌టీయూసీ తమిళనాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె ఏ మనోకరన్, రిటైర్డ్ అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె హరిదాస్, డాక్టర్ ఎస్ జ్ఞాన శేఖర్, డాక్టర్ కుమార్, డాక్టర్ శివప్ప, కెపి నితీష్ శ్రవణ్, డాక్టర్ గుణవంత మంజు, డాక్టర్ ఎస్ రవిచంద్రన్, డాక్టర్ చేరాల ప్రకాష్ చేతుల మీదుగా భూతం ముత్యాలు కు గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్, మెడల్, మెమొంటోను అందుకున్నారు. ముత్యాలుకు డాక్టరేట్ రావడం వల్ల శ్రేయోభిలాషులు ,సాహిత్య అభిమానులు అభినందనలు తెలిపారు.

ప్రతి మహిళా సభ్యురాలికీ వడ్డీ లేని రుణాలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ



ఇందిరా క్రాంతి పథకం ద్వారా ప్రతి మహిళా సభ్యురాలుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో స్వయం సహాయక సంఘం ఏపిఎం, సీసీలు మరియు స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం లో మాట్లాడారు.ఇందిరా క్రాంతి పథకం ద్వారా సూక్ష్మ చిన్న పరిశ్రమ ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సంఘాలను అవకాశం లభిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామన్నారు. సీఎం మహిళా సంఘాలను బలోపేతం చేయాలని ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ప్రతి మహిళలకు రూ.2లక్షల రుణం మాఫీ ,మహిళా సంఘాలలో సభ్యత్వం పొంది ఉన్న వారికి ఇన్సూరెన్స్, సభ్యత్వం పొంది,రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రమాద బీమా పథకం ద్వారా 10లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందజేయనున్నట్లు తెలిపారు.

ఉద్యోగ విరమణ అనంతరం ప్రజాసేవలో గడపాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని అనంతరం ప్రజాసేవలో గడపాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ రీజియన్ గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆకాంక్షించారు. శనివారం టీజీఆర్‌టీసీ కంట్రోలర్‌గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ డిపో కార్యదర్శిగా పని చేస్తున్న బోడ స్వామి ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగింది. ఈ సందర్భంగా బోడ స్వామి దంపతులకు సన్మానం చేసి మెమొంటో అందజేశారు. అనంతరం వీరారెడ్డి మాట్లాడుతూ 30 ఏండ్లుగా ఆర్టీసీ డ్రైవర్‌గా, కంట్రోలర్‌గా సేవలందించి ఉద్యోగ నిర్వహణలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శిగా ఉద్యోగ కార్మికుల సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల రక్షణ కోసం పనిచేసిన బోడ స్వామి ఉద్యోగ విరమణ అనంతరం పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజా జీవితం గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షులు కందుల నర్సింహ, డిపో ఉపాధ్యక్షురాలు రేవతి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, నగేష్ , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చీటింగ్ కేసులు

- జిల్లా వ్యాప్తంగా 1769 వాహనాలు సీజ్
- నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నేర నియంత్రనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారం రోజులలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే 1769 వాహనాలను పట్టు కొని సీజ్ చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఉపయో గిస్తున్నారని, నేరాల నియంత్రణ, చేధన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి నుండి జిల్లాలో నెంబర్ ప్లేట్లు లేకుండా,నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.

అధికారులకు ఘనంగా సన్మానం

జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ బి.యాదగిరి, ఎస్.నం దులాల్, ఏఎస్ఐలు ఎంఏ. ఖదీర్, ఎన్.వెంకటేశ్వర్లు, ఏఆర్ ఎస్ఐ ఎన్.నరసింహ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ రావు, ఎల్‌జి ఎస్ పుల్లమ్మ లను జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ సన్మానించారు. పోలీసు శాఖకు అందించిన సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గౌరవమైన పోలీస్ శాఖ లో చేరి సుదీర్ఘ కాలం సేవలందిస్తూ పదవి విరమణ పొందడం చాలా అదృష్టమన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనం తరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. అనంతరం వారికి ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈకార్య క్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,యస్.బి డిఎస్పీ రమేష్, ఏఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ షబ్బీర్, ఆర్.ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ శ్రీశైలం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

వ్యవసాయంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించటం కోసం పార్లమెంటులో చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ శ్రీశైలం, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణకేంద్రంలో రైతు సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నల్ల బ్యానర్లు,బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని కోరారు. రైతుబంధు, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, వివిధ ప్రజాసంఘాల నాయకులు శీలా రాజయ్యలడే రాములు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య, లోడే విష్ణుమూర్తి, వెంకట్ రెడ్డి,తీగల కృష్ణయ్య, సత్తయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలి

- ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తీవ్రమైన డాక్టర్ల కొరత, సిబ్బంది కొరత, మంచినీటి సౌకర్యం, ఓపీ సేవలు పెంచడం,వెంటనే చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలేబోయిన వరలక్ష్మి, పాలడుగు ప్రభావతిడిమాండ్ చేశారు. మిర్యాలగూడ ప్రభుత్వాస్పత్రిలో ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల వార్డులో మందుల కొరత ఏమీ లేదని, ప్రతిరోజు 800 నుండి 900మంది వరకు ఓపికి వస్తున్నారని కేవలం ముగ్గురు డాక్టర్లు చూడడం వల్ల సమయం లేక గర్భిణీ స్త్రీలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సౌకర్యం కు అదనంగా నీటి ట్యాంకర్ ఏర్పాటు చేయాలన్నారు. నర్సుల సిబ్బంది కొరత ఉన్నదన్నారు. గతంలో ఇచ్చిన తల్లి పిల్లలకు కిట్ ప్రతి పేద మహిళలకు చేరేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తగు పరిశీలన జరిపి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాతూరి గోవర్ధన, టౌన్ కమిటీ సభ్యురాలు కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు జాడేది..?

- బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు ఇక్కట్లు
- రహదారి సౌకర్యం ఉన్నా బస్సు రాదు
- నేర్మట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి బందు చేశారు
- నేటికి బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామాలు



నవతెలంగాణ-చండూరు

పల్లెలో నివసించే ప్రజల రవాణ సౌకర్యం కోసం పల్లె వెలుగు బస్సులు నడిచేవి. కానీ ఇవి ఇప్పుడు కనిపించడం లేదు. కేవలం పట్టణాలకు పరిమితం కావడంతో పల్లెల్లో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు, విద్యార్థులుఆవేదన చెందుతున్నారు. మండల పరిధిలోని నేర్మట గ్రామానికివిద్యార్థులకు, ప్రజలకు ఉదయం ఏడు గంటలకు నల్లగొండ కు పోవడానికి బస్సు సౌకర్యం ఉండేది. కానీ గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సును బంద్ చేశారు. సుమారు రెండు నెలలు ఉండి ఈ బస్సును నిలిపివేశారు. ఉదయం 8 గంటలకు నేర్మట గ్రామం నుండి చౌటుప్పల్ కు, చౌటుప్పల్ నుండి సాయంత్రం 6 గంటలకు తమ గ్రామం నుండి నల్లగొండకు మాత్రమే నడిచేదని, ఆ బస్సు మాత్రం ఎందుకు బందు చేశారో అర్థం కావడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం లేని గ్రామాలను పరిశీలించి పల్లె వెలుగు బస్సులు నడిపే విధంగా కృషి చేయాలని ప్రజలు, విద్యార్థులు, కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో అందే విధంగా చూడాలని కోరుతున్నారు. గతంలో నల్లగొండ డిపో నుండి సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి కనగల్, చండూరు, నేర్మట మీదుగా శివన్న గూడెం, మర్రిగూడెం, మాల్ కు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేది. మళ్లీ మాల్ నుండి ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు బయలుదేరి మర్రిగూడెం, శివన్న గూడెం, దోని పాముల, నేర్మట కు ఉదయం ఏడు గంటలకు వచ్చి చండూరు, కనగల్, నల్లగొండకు బస్సు సౌకర్యం ఉండేది. గతంలో ఉదయం సమయాన నేర్మట నుండినల్లగొండకు బస్సు పోవడం వల్ల ఎంతోమంది విద్యార్థులకు , ప్రజలకు అనుకూలంగా ఉండేది. కానీ ఆర్టీసీ అధికారులు బస్సును బంద్ చేశారు.

నేటికి బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామాలు

నేటికీమారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేక పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి రాలేకఆర్థికంగా నష్టపోతు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని జోగిగూడెం, తిమ్మారెడ్డి గూడెం, నేర్మట, గొల్లగూడెం, తాస్కాని గూడెం, బోడంగి పర్తి, గుండ్రపల్లి, చామలపల్లి, శిర్దపల్లి, మెండు వారి గూడెం, కస్తాల, ఈ గ్రామాలకు బస్సు సౌకర్యంలేకప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చండూరు మండల పరిధిలోని బోడంగి పర్తి గ్రామానికి ఎంతోమంది విద్యార్థులు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలలో వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొనిలేని గ్రామాలకుబస్సును ఏర్పాటు చేయాలని, గతంలోనేర్మ టకు వచ్చే బస్సును పునరుద్ధరించాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

నేర్మటకు వచ్చే బస్సు పునరుదించాలి

సీఐటీయూ మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్



గతంలోనేర్మట గ్రామానికి ఉదయం 7 గంటలకు మా గ్రామం నుండి బస్సు నల్లగొండకు పోయేది. కానీ అనివార్య కారణాలవల్ల ఆర్టీసీ అధికారులు బస్సును బందు చేశారు. మండల పరిధిలోని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం మాల్ నుండి మర్రిగూడెం, శివన్న గూడెం, నేర్మట నుండి చండూరు, కనగల్, నల్లగొండకు బస్సు సౌకర్యం ఉండేది.సాయంత్రం నల్లగొండ నుండి నేర్మటకు వచ్చి ధోని పాముల, శివన్న గూడెం, మర్రిగూడెం, మాల్ కు పోయేది. ఈ బస్సు విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేది. కానీ ఆ బస్సునుఆర్టీసీ అధికారులు నిలిపి చేశారు. తక్షణమే ఆ బస్సును పునరుద్ధరించాలని, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సత్యం మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిత్తలూరి సత్యం శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహంపై ఆ పార్టీ జెండాను పార్టీ మండల కార్యదర్శి అవిరే అప్పయ్య మండల కమిటీ సభ్యుడు తొండల నారాయణ కప్పి జోహార్లు అర్పించారు. సత్యం మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. చిన్న వయసులో పట్టిన ఎర్రజెండాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు వదల లేదని చివరి వరకు కమ్యూనిస్టుగానే బతికాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లుట్ల లింగయ్య, ఎరుకల నాగరాజు, తొండల వెంకన్న, దేవులపల్లి రాములు, జానీ మియా, బిక్షం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

దాతలు ఏర్పాటుచేసిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

దాతలు ఏర్పాటుచేసిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ డెలిగేట్ సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డిలు అన్నారు.శనివారం రామలయంలో, తమ్మర హైస్కూల్‌లో సజ్జా సూర్య నారాయణ సరోజినిల ద్వితీయ వర్ధంతి సందర్భంగా రూ.2లక్షల విలువగల ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ విరాళంగా అందజేసిన స ందర్భంగా దాతలను అభినందించారు.అనంతరం మాట్లాడుతూ సజ్జా సూర్యనారాయణ సరోజిని ఎర్నేని వెంకటేశ్వరరావు శకుంతల జ్ఞాపకార్థం విద్య ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి సజ్జా త్రివేది చేయూతనివ్వడం ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల రమేశ్, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, సత్యబాబు, గుళ్లపల్లి సురేష్, కౌన్సిలర్ సామినేనినరేష్, దాతలు సజ్జా త్రివేది, హైమావతి, సరోజినీ, నటేష్ కుమార్, బొజ్జ మోహన్‌రావు, నాగమణి, వేనేపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా

- జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు ఎక్కడా..?
- ఎస్సీ స్టడీ సర్కిల్ కు కేటాయించిన స్థలంలో కట్టడాలు
- సర్వే నెంబర్ 817 లో స్థలం హాంఫట్
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆక్రమణ
- అమ్ముకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- నిర్మాణాలకు పర్మిషన్ ఎక్కడిది
- ఇంటి నెంబర్లు ఎలా ఇచ్చారు..?
- కబ్జాపై చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ నడిబొడ్డున జేజే నగర్ లోని 29 వ వార్డులో గల 817 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమి లో గల ఒక ఎకరం 6 గుంటల స్థలం యథేచ్ఛగా కబ్జా కు గురైనప్పటి సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.అదేవిధంగా ఆక్రమణల కూల్చివేతలపై హడావుడి చేసే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు కండ్లు ఉండి చూడలేని కబోది లా ఈ కబ్జాదారుల పట్ల వ్యవహరిస్తున్నారు. పాత జాతీయ రహదారికి అత్యంత సమీపంలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అధికారుల సాక్షిగా.. కబ్జాకు గురువుతోంది. ఈ తతంగమంతా తెలిసి కూడా చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు చేష్టలూడిగి చూస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరితో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ రాజకీయ అండదండలతో కబ్జాదారులు చెలరేగిపోయారు.ఆనాటి రాజకీయ బడా నాయకుల అండతో కొందరు బీఆర్ఎస్ లీడర్లు,ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి తప్పుడు రికార్డులు సృష్టించుకుని నడిబొడ్డున గల 817లో గల భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటూ వస్తున్నారు. అయితే ఇంత పెద్ద ఎత్తున కబ్జాల పర్వం కొనసాగుతున్నప్పటికీ అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా అధికారులు ఆశించిన రీతిలో స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. కాగా సద్దుల చెరువు కట్టా కు అనుకోని ఉన్న జేజే నగర్ లోని నవోదయ హాస్టల్ పక్కనే కార్యాలయ సూర్యాపేట గ్రామ సేత్వార్ రికార్డు ప్రకారం 817 సర్వే నెంబర్ మాత్రమే ప్రభుత్వ భూమి అని 816,818 సర్వే నెంబర్లు చౌద ఇనాం భూములు గా రీకార్డులలో ఉంది. అదేవిధంగా 817 ప్రభుత్వ సర్వే నెంబర్ లో ఒక ఎకరం 31 గుంటలు ఉండగా..816 లో ఒక ఎకరం 25 గుంటలు,818 లో ఒక ఎకరం 23 గుంటలుగా రీకార్డులలో నమోదై ఉంది. ఈ క్రమంలో 817 లోని ప్రభుత్వ భూమిలో ఉన్న ఒక ఎకరం 31 గుంటల స్థలంలో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆనాటి ఎమ్మెల్యే,ప్రస్తుత నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సూచన మేరకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మాణం నిమిత్తం రెవెన్యూ అధికారులు 0.18 గుంటలు కేటాయించగా ఆనాటి మంత్రి జగదీశ్‌రెడ్డి హయాంలో కుమ్మరి సంఘం కమ్యూనిటీ హల్ హస్టల్ భవనం నిర్మాణం కోసం 0.7 గుంటల స్థలాన్ని కేటాయించారు. అయితే మొత్తంగా 25 గుంటల స్థలం అభివృద్ధి పనులకు కేటాయించిన మరి మిగిలిన ఒక ఎకరం 6 గుంటల స్థలం ఎక్కడికి పోయిందనేది తేలాల్సి ఉంది. ఇక ఎమ్మెల్యే గా జగదీశ్‌రెడ్డి గెలిచిన తర్వాత సూర్యాపేట జిల్లా కావడంతో పాటు అభివృద్ధి వేగం అందుకోవడం వెనువెంటనే జరిగిన విషయం తెల్సిందే. ఇందులో భాగంగానే గత 2018 ఎన్నికలకు ముందు 817 సర్వే నెంబర్ లో కొంత భాగాన్ని కుమ్మరి సంఘం భవనానికి కేటాయించి నిర్మాణం కూడా పూర్తి చేసిన విషయం తెల్సిందే. ఇదే క్రమంలో 20 గుంటల స్థలంలో ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంత్రి జగదీశ్‌రెడ్డి కూడా భావించారు. అందుకు తగ్గట్టుగా ఆ స్థలంలో ఫౌండేషన్ వేయడంతో పాటు 20 గుంటల చుట్టూతా ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయించారు. కాలక్రమంలో ఎం జరిగిందో తెలియదు కాని ఆనాడు దామోదర్ రెడ్డి అనంతరం జగదీశ్‌రెడ్డిలు స్టడీ సర్కిల్ సెంటర్ కు కేటాయించిన స్థలం అన్యాక్రాంతం అవుతూ వచ్చింది. ఇక్కడే మిగిలిన ప్రభుత్వ భూమి ని కొందరూ బీఆర్ఎస్ నేతలు ఇంకా కొందరు కౌన్సిలర్లు తోచిన రీతిలో ఇష్టానుసారంగా కబ్జాలకు పాల్పడ్డారు. దీంతో హైటెక్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కబ్జాదారులకు ఫలహారంగా మారాయి. వీరికి ఆనాడు క్యాంపు కార్యాలయం మద్దతుగా నిలవడంతో స్థలాన్ని ఆక్రమించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ స్థలాన్ని రియల్ ఎస్టేట్ గా ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. ఆనాటి కమిషనర్ రామాంజనేయరెడ్డి ఆదేశాల మేరకు అధికారులు కట్టడాలను కూల్చివేశారు. కాగా పది రోజుల వ్యవధిలోనే ఆనాడు క్యాంపు కార్యాలయం నుండి మున్సిపల్ ఆఫీస్‌కు వార్నింగ్ పోవడంతో కూల్చివేసిన నిర్మాణాల స్థలంలో తిరిగి బహిరంగంగా పునర్నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఆనాడు అధికారులు, స్థానిక నాయకుల అండదండలతో రేయింబవళ్లు నిర్మాణాలు చేపడుతూ కబ్జాదారులు కాలనీని సృష్టించారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం గజం ధర 25000 రూపాయలకు పైగా నడుస్తోంది. ఎంతో 'కాస్ట్లీ' భూమిని కబ్జాదారులు అప్పనంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్న తీరు పై



ప్రజలు విస్తుపోతున్నారు.పట్టణ నడిబొడ్డున ఎంతో కోట్లాది రూపాయల విలువ గల భూమిని యథేచ్ఛగా కబ్జా చేసుకొని నిర్మాణాలు చేస్తుంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎం చేస్తున్నట్లు అనే అనుమానపు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలంలో ఏ ప్రాతిపదికన నిర్మాణం చేస్తున్నారో తేలాల్సి ఉంది. అదేవిధంగా మున్సిపల్ టీపీఓ సెక్షన్ వాళ్ళు ఇక్కడి నిర్మాణాలకు ఏ విధంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం జిల్లాలో అక్రమ కట్టడాలు, కబ్జాల పై జిల్లా అధికారులు, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్న విషయం తెల్సిందే. మరి వీరికి ఈ 817 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమి కండ్లకు కనిపించడం లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇలాంటి అక్రమార్కులను నిరోధించేందుకు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన ఆక్రమణకు గురైన సర్కారు భూములను రక్షించేందుకు చర్యలు మొదలు పెట్టాలని పలువురు సూచిస్తున్నారు. దీనికితోడుగా సర్కారు భూములను కాపాడేందుకు కంచెలు ఏర్పాటు చేసి ఆక్రమణలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు.దాదాపుగా ఎకరం 30 గుంటల స్థలంలో ప్రభుత్వం కొన్నింటికి కేటాయించగా ఇక మిగిలిన స్థలం పూర్తిగా కబ్జా కు గురికావడంతో ఇండ్లు లేని నిరుపేదలు ఆ స్థలాన్ని తమకు కేటాయించి న్యాయం చేయాలని మాజీమంత్రి, నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి మొర పెట్టుకుంటున్నారు. మరి సంబంధిత అధికారులు ఈ కబ్జా వ్యవహారం పై ఏ మేరకు స్పందిస్తారో వేచిచూడాలి.

మున్సిపల్ కమిషనర్ వివరణ :817 సర్వే నెంబర్ లో నిర్మించుకున్న 14 ఇండ్లకు గతంలో మంజూరు చేసిన ఇంటి నెంబర్లను ప్రస్తుతం విచారణ జరిపి తొలగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.అన్ని రకాలుగా అనుమతులు ఉన్న వాటికి మాత్రమే ఇంటి నెంబర్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



బొగ్గు గనుల వేలం పాట ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందుధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలం వేస్తున్నదని అన్నారు.సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో పాటు వేలంపాటలో పోటీ పడాలని నిర్వహించిందన్నారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థఅన్నారు. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలికానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నదని విమర్శించారు.ఇప్పటికే నాలుగు బ్లాకులు గత బీఆర్ఎస్ పాలనలోనే మోడీ ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు అప్పగించిందని ఆరోపించారు. మన రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖామంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించటం అన్యాయమన్నారు. పైగా సింగరేణిని ప్రయివేటీకరించబోమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బొగ్గు బ్లాకులన్నీ ప్రయివేట్ సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముందని ప్రశ్నించారు. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరచి మూతపడే వైపు మోడీ ప్రభుత్వం నెట్టుతున్నదని విమర్శించారు. తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు కదలాలని కోరారు.నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ (నగదీకరణ) పేరుతో దేశంలో 6 లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు కట్టబెడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.అందులో భాగంగానే రు.28,747 కోట్ల విలువైన గనులను ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. గత పదేండ్లలో మోడీ ప్రభుత్వం సుమారు 200 బొగ్గు బావులను ప్రయివేటు సంస్థలకు కారు చౌకగా కట్టబెట్టిందన్నారు. దీని ఫలితమే ఇప్పుడు జరుగుతున్న వేలంఅన్నారు. దేశవ్యాపితంగా 10వ విడతలో 61 బొగ్గు బావులను వేలం వేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో బీజేపీ నుంచి 8 మంది శాసనసభ్యులు, కాంగ్రెస్ నుండి 8మంది పార్లమెంట్ సభ్యులు ఉండి కూడా తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు, మరో 26 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పిస్తుందన్నారు. సింగరేణి రు.35 వేల కోట్ల టర్నోవర్‌తో లాభాల బాటలో నడుస్తున్నదన్నారు. యేటా రెండు నుండి మూడువేల కోట్ల రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న బొగ్గు పావులను ప్రైవేటుపరం చేయడంలో అందరిమేంటని ప్రశ్నించారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడుగంటుతున్నాయిని . కొత్త బ్లాకుల్లో తవ్వకాలు ప్రారంభించాలన్నారు. వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నదని తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.వేలం పాట ప్రారంభం కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఇది వేలంపాట ప్రక్రియను ఆమోదించడమే కదాఅని ప్రశ్నించారు. శ్రావణపల్లి బ్లాకుతో పాటు, ఆ రెండు బ్లాకులను కూడా తక్షణం సింగరేణికే అప్పగించాలని ప్రభుత్వం ఎత్తిస్తుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకుని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి అందజేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపిజిల్లా కమిటీ సభ్యులు జిల్లా పెళ్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, మేకనబోయిన శేఖర్, వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, మేకన బోయిన సైదమ్మ, పులుసు సత్యం, పల్లె వెంకట్ రెడ్డి, చిన్నపంగా నరసయ్య ఎల్గూరి గోవింద్ బెల్లంకొండ సత్యనారాయణ,ప్రజా సంఘాల నాయకులు ములకలపల్లి రాములు,రణపంగా కృష్ణ, షేక్ సైదా, చందా చంద్రయ్య, నాగటి చిన్న రాములు, పోసనబోయిన హుస్సేన్, మాలోతు బాలు నాయక్ ,వల్లపు దాసు సాయికుమార్, షేక్ ఖాజాబీ, నందిగామ సైదులు, దేవరకొండ యాదగిరి,సోమ పంగ జానయ్య, కోడి ఎల్లయ్య, అరవ పల్లి లింగయ్య, మామిడి పుల్లయ్య, స్టాలిన్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, ఆరే రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సలీం షరీఫ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రయివేట్ పాఠశాలలో అడ్మిషన్ ఫీజు రూ.2వేల నుండి రూ.3వేలు వసూలు చేస్తూ ఎవరికి రశీదు ఇవ్వడం లేదన్నారు.గవర్నమెంట్ రూల్స్ పాటించడం లేదన్నారు. ప్రయివేట్ యాజమాన్యం నోట్‌బుక్స్‌కు విద్యార్థుల నుండి రూ.10 వేల నుండి రూ.15వేల దాకా వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ఏడాదికి ఫీజులు అధికంగా వసూలు, అలాగే ఫిట్‌నెస్ బస్సులు లేవన్నారు.ప్రయివేట్ పాఠశాలల్లో ఒకటి రెండు బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ ఉందన్నారు. వాటి మీదనే పిల్లల్ని స్కూల్‌లో దింపే విధంగా చూస్తున్నాయన్నారు. విద్యార్థులకు స్కూల్ డ్రెస్ అని షఉ అని ఇలా అనేక రకాలుగా విద్యార్థి దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు.మా దగ్గరే కొనాలి.. బయట కొనొద్దని..ఒకవేళ కొంటే పాఠశాలకు తీసుకురావొద్దని చెప్పి విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాయన్నారు. ప్రయివేట్ స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్స్ క్వాలిఫికేషన్ మరి స్కూల్‌లో నోటీసు బోర్డు పెట్టాలి కానీ పెట్టడం లేదన్నారు. విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ,బాత్రూమ్ సౌకర్యం ఉండాలని,కానీ ఉండడం లేదన్నారు. పట్టణంలోనిప్రయివేట్‌స్కూళ్లలో తనిఖీ చేసి నిబంధనలు పాటించని స్కూల్స్ అనుమతులను రద్దు చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గొబ్బి అబ్బురాం,జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న గదుల సీజ్

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపాలిటీ కేంద్రంలోని మాంటిస్సోరి హైస్కూల్లో అక్రమంగా పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎస్‌యుఐ నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మాంటిసోరి హై స్కూల్ నందు తనిఖీ చేయగా పుస్తకాలు అమ్ముచున్న గదిని సందర్శించి కలెక్టర్, డీఈవోకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి మండల విద్యాధికారులను స్కూళ్ల వద్దకు పంపించి పుస్తకాలు విక్రయిస్తున్న గదులను సీజ్ చేయించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తున్నారని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అలాంటి స్కూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎన్ఎస్‌యుఐ అండగా ఉంటుందని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సంతోష్,సోషల్ మీడియా ఇంచార్జ్ గద్దల అందీప్, జిల్లా కార్యదర్శి గణేష్ ముదిరాజ్,బోనగిరి యశ్వంత్,మామిడాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

- లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మెన్ గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

కుట్టు శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి లు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యానగర్లో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి ఆధ్వర్యంలో మొత్తం మూడు విడుతలుగా నిర్వహించిన కుట్టు శిక్షణలో 120మంది మహిళలు శిక్షణ పొందారన్నారు. ఈ శిక్షణకు మహిళలు ఒక్కొక్కరూ రూ 300 చెల్లించాల్సి ఉండేదని కానీ ఆ భారం వారిపై పడకుండా శిక్షకురాలికి పదివేల వేతనం తన సొంత ఖర్చులతో ఇచ్చినట్లు తెలిపారు. ఈ కుట్టు శిక్షణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడి స్వయం సమృద్ధి' సాధిస్తారన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సెక్రటరీ వెన్న కవిత, ట్రెజరర్ ధాకా విజయలక్ష్మి, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట సెక్రటరీ వెంపటి శబరి నాద్, మందడి రమాదేవి, కేతిరెడ్డి పద్మ, కొప్పు సందీప్, పాల్గొన్నారు.

రైతుభరోసా అమలుపై అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గ కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను సూర్యాపేట జిల్లా సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ గజవెల్లి శ్రీనివాస్ సేకరించారు. శనివారం మండల కేంద్రంలో డిసిసిబి,డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ మేరకు రైతులందరూ 10 ఎకరాల వరకు ఉన్న రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని, వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకే రైతు భరోసా కల్పించాలని, వ్యవసాయానికి అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా నుంచి తొలగించాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు కూడా రైతు భరోసా కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ ఆడిటర్ రామచంద్రయ్య ఏ డి ఏ జగ్గు నాయక్ మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ ఏఈఓ లు మనోహర్,సాయి శ్రీజన, లక్ష్మీ ప్రసన్న, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సొసైటీ డైరెక్టర్లు పెండెం యాదగిరి, రామచంద్రు, మల్లయ్య, బిక్షంరెడ్డి, రవీందర్‌రెడ్డి యాకయ్య, రామనరసమ్మ, ఈదప్ప, పూలమ్మ వివిధ గ్రామాల రైతులు సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-అర్వపల్లి

పాఠశాలల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అనంతరం నూతనంగా వచ్చిన ఉపా ధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృది కోసం జెడ్పీ నిధుల నుండి 3 లక్షలతో స్టేజీ నిర్మాణం,2 లక్షలతో నీటి సౌకర్యానికి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో పని చేయు చున్న ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల జవాబు దారీతనం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందించాలని, ఉద్యోగులు, సిబ్బంది తప్పక సమయాపాలన పాటించాలని సూచించారు. కార్యాలయాల్లో రికార్డ్ గదులతో పాటు హాజరు రిజిస్టర్స్ లను పరిశీలించారు. సమయానికి రాని సిబ్బందిపై వాకప్ చేశారు, రికార్డ్స్ గదుల్లో సరైన రీతిలో రికార్డులను ఉంచాలని అలాగే అన్ని కార్యాలయాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.తనిఖీల్లో భాగంగా రెవెన్యూ ఎలక్షన్ సెల్, రెవెన్యూ రికార్డ్ రూమ్, డిపిఆర్ఓ, డిటిఓ, డిఎంహెచ్ఓ, డిపిఓ, డిఆర్‌డిఏ, డిఎం పౌర సరఫరాలు, డీఎఫ్ఓ, ఉద్యాన తదితర శాఖలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.21 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.21వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబాలను పోషించుకోలేక అంగన్వాడీలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక యాప్‌లు (పోషణ్ ట్రాకర్, NHTS) ఆన్‌లైన్‌తో పాటు వారితో ప్రభుత్వ కార్యక్రమాలు కుటుంబ సర్వేలు మిషన్ భగీరథ సర్వేలు బీ ఎల్‌ఓలుగా ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో వారిని వినియోగి ంచుకుంటూ అదనపు భారం మోపుతున్నారన్నారు. అదనపు పని భారం వల్ల వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. కొంతకాలంగా గ్యాస్, కూరగాయల బిల్లులు, టీఏ,డీఏ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. శాఖాపరమైన పనులే కాకుండా ఇతర పనిభారం పెంచడం వాళ్ళపై అధికారుల ఒత్తిడి వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-పాలకవీడు

గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుత పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వేళ ఇచ్చిన హామీల అమలుకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికీ అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు అవుతున్న ఒకటి రెండు హామీలు తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడం కోసం టైం బాండ్ నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆధార్ డాక్యుమెంటేషన్ అప్‌డెట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఉద్యోగులు ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జ్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ఎస్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన ఆధార్ అప్డేట్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ పి శ్రీవాణితో కలిసి ఆయన కేంద్రాన్ని పరిశీలించారు అనంతరం ఆధార్ ను డాక్యుమెంటేషన్ అప్డేట్ చేసుకున్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టు సిబ్బంది విధులలో నిరంతరం సేవలందిస్తూ ఉంటారని తమ ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవడానికి సమయం లేకపోవడం వలన సిబ్బంది సౌకర్యార్థం కోసం కోర్టు ఆవరణలోనే ఈ అవకాశం కల్పించినట్లు వివరించారు. కావున అడ్రస్ చేంజ్, బయోమెట్రిక్ అప్డేట్, డాక్యుమెంటేషన్ అప్డేట్ చేసుకోదలచిన వారు వారి కుటుంబ సభ్యులతో వచ్చి ఈ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ కార్యక్రమంలో మొత్తం 42 మంది కోర్టు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆధార్ డాక్యుమెంటేషన్ అప్డేట్ చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫార్, కోర్టు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-సూర్యాపేట



పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యం.వి భవన్‌లో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా సంక్షోభంలో ఉందన్నారు. మొదటి పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం చదువులపై చిన్నచూపు చూసిందన్నారు. ముఖ్యంగా ఎస్టి, ఎస్సి, బిసి సామాజిక వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఉపకార వేతనాలపై ఆధారపడి చదువుతున్నారని, గత ఆరు సంవత్సరాల నుండి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. 2019 నుండి ఇప్పటివరకు 8214.57 కోట్ల రూపాయల ఫీజులు బకాయిలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఆందోళన చేసినప్పుడు టోకెన్ జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే నెపంతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.విద్యార్థుల ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులు తెచ్చి యాజమాన్యాలకు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకునే దుస్థితి నెలకొందని పేర్కొన్నారు . గత ప్రభుత్వానికి భిన్నంగా ఉంటామని విద్యార్థులను ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు విద్యార్థుల బకాయిలను విడుదల చేయలేదని ధ్వజమెత్తారు. తక్షణమే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ భానోత్ వినోద్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, కంప సాటి విష్ణు, తన్వేష్, అభి, అనిల్, సుమన్, రవి పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



బీజేపీ ప్రభుత్వం గతంలో తెచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి డిమాండ్ చేశారు. శనివారం టీఎన్‌టీయూసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పట్టణంలోని లేబర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరించడం సరికాదన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 5 ప్రకారం పనివేళలు పని ప్రదేశంలో భద్రతా, రవాణా సౌకర్యాలు, కనీసవేతనాలు, మహిళా ఉద్యోగుల భద్రతకు సంబంధించిన కొన్ని షరతులను అమలు చేయాలనే నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వడం సరికాదన్నారు. అనేక ఏండ్లుగా ఐటీ, సిమెంట్ పరిశ్రమలను కంపెనీలను కార్మిక శాఖ తనిఖీలు చేయడం మానేసిందని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 5 కూడా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గుండెబోయిన ఎంకన్న, రామయ్య, ఎస్సార్‌రెడ్డి,అజహర్, శ్రీను, సైదులు, ప్రకాశ్, పాల్గొన్నారు .

రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బంధు (భరోసా) పథకం పై రైతులు తమ అభిప్రాయాలు తెలియజేయాలని ప్రాథమిక సహకార సంఘాల డీసీవో పద్మ సూచించారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మారినేని సుధీర్ రావు అధ్యక్షతన శనివారం ఆ సంఘం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక జనరల్ బాడీ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. సింగిల్ విండో బ్యాంకు ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నామని చెప్పారు. రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. త్వరలో మీ సేవ ద్వారా అన్ని రకాల సేవలు కల్పిస్తామని చెప్పారు. విత్తనాలు కావాల్సిన రైతులు 5 సబ్ సెంటర్‌లలో ఉన్నాయని అన్నారు. రైతు భరోసా పథకానికి ఎంత భూమికి భరోసా ఏంతివ్వాలని రైతులు తమ అభిప్రాయాలు తెలిపారు. ఎక్కువ మంది రైతులు ఎంత భూమి సాగు చేస్తే అంతటికి ఇవ్వాలని అభిప్రాయాలు చెప్పారు. గుట్టలు, వెంచర్లు, సాగు చేయని భూమికి ఇవ్వొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎల్పి కృష్ణ,ఎంపీటీసీ సభ్యులు మిర్యాల పార్వతమ్మ గోవిందరెడ్డి, సీఈఓ వాసు, ఏవో ఆశా కుమారి, ఏఈవో లు పవన్, సాయి, వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కుర్ర సైదులు, రైతు బంధు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సేవారంగంలో ర్యాకల శ్రీనివాస్‌కు డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు ర్యాకల శ్రీనివాస్ కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌కు చెందిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ ర్యాకల శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించి శనివారం డాక్టరేట్ పట్టాను యూనివర్సిటీ ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సేవారంగం డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేసిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పగిడిపల్లి సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణం 12వ వార్డు పగిడిపల్లి, తాతానగర్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్‌కుమార్‌రెడ్డికి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రమోద్‌కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు నోముల తరుణ్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, వడిగం శ్రీనివాస్, రేగుల రాజు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



వికలాంగ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో సీవియర్ డిజబులిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ఆధ్వర్యంలో కర్నాటి అనిల్-స్వప్న దంపతుల కుమారుడు ఐషాన్‌రాజ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం చౌటుప్పల్ మండలపరిధిలోని కండర క్షీణిత, వెన్నెముక, తీవ్ర వైకల్యం కలిగిన 40 మంది వికలాంగులకు నిత్యావసర వస్తువులను డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ ఎస్.శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యశోద మాట్లాడుతూ ఫిజియోథెరపీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎస్ఆర్ ఫండ్ అవకాశం ఉంటే మొదటగా దివ్యాంగ బాధితులకు అవకాశం కల్పిస్తామన్నారు.అడ్వకేట్ తాడూరి పరమేశ్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను లాయర్‌గా తన వంతుగా సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ, పి.వసంతకుమారి, టి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విజయవంతంగా క్లాసులు ప్రారంభం

- విస్తృతంగా కొత్త చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి కోర్టులో ఒకరోజు శిక్షణాతరగతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.జయరాజు ప్రారంభించారు. అనంతరం ఐలూ రాష్ట్ర అధ్యక్షులు కొన్ని సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా ఉండాలని, చట్టాల పట్ల నిరంతరం అవగాహన చేసుకోవడం అవసరమని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరినాథ్, ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి, నాగారం అంజయ్య రాపోలు భాస్కర్, అలేరు ప్రెసిడెంట్ జూకంటి రవీందర్, ఎండి రహీం, శ్రీకాంత్, గోదా వెంకటేశ్వర్లు,బార్ ఉపాధ్యక్షులు కే జయ కృష్ణ ,ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, బోల్లేపల్లి కుమార్ ఎండి నిహాల్, బొట్టు వెంకటేశం, మేడబోయిన దాసు విద్యాసాగర్ పాల్గొన్నారు.



జూలై 2న జెడ్పీ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

వచ్చే జూలై 2 వ తేదీన జిల్లా ప్రజా పరిషత్‌కార్యాలయంలో ఉదయం 10-30 గంటలకు జిల్లాలో ఐదేండ్ల కాల వ్యవధిలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించేందుకు గాను జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందని జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు మండలానికి రానున్న రాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు ఈ నెల 30 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12-30 గంటలకు బొమ్మలరామారం మండలం న్యూరంగాపూర్ గ్రామంలోని హైదరాబాదు డిఫెన్స్ అకాడమీ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 2.00 గంటలకు తిరిగి హైదరాబాదుకు బయల్దేరుతారని తెలిపారు.

ఎయిమ్స్‌ను సందర్శించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ రంగాపురం ప్రాంతంలో గల ఎయిమ్స్ ఆస్పత్రిని శనివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు కలిసి ఆస్పత్రిలోని వివిధ భాగాల్లో వైద్యులు అందిస్తున్న సేవలను గురించి చికిత్స పొందుతున్న పేషెంట్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియాతో పాటు ఎయిమ్స్ అధికారులు,భవన నిర్మాణ సంస్థ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సుమారు రెండు గంటలపాటు సమావేశం నిర్వహించి ఎయిమ్స్ నిర్మాణంపై అలసత్వం వహించరాదని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహించి నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ఎయిమ్స్‌లో ఉద్యోగాల నియామకాలపై జరిగిన అవకతవకల్లో ఎలాంటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్నారు.డబ్బులు తీసుకొని కాంట్రాక్టు బేస్ మీద తిసుకుంటున్నా సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, తదితర ఉద్యోగాల నియామకంపై ఎయిమ్స్ అధికారులు కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని స్థానికంగా దుమారం రేగడంపై ఎంపీ, ఎమ్మెల్యే ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియాపై మండిపడ్డారు. ఉద్యోగ నియామకల్లో పూర్తిగా స్థానికులకు అవకాశం ఇవ్వాలని,డబ్బులు ఆశించకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కె.జెండగే, కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్‌రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, పంజాల పెంటయ్యగౌడ్, గడ్డం బాలకృష్ణ, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, టంటంభార్గవ్, వాసుదేవరెడ్డి, సంధిగారి బసవయ్య, సుర్వి వేణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బేగంపేట పాలసంఘం చైర్మెన్‌గా రామస్వామి

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బేగంపేట గ్రామంలో పాల సొసైటీ నూతన చైర్మెన్‌గా బొమ్మగాని రామస్వామి శనివారం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా నాగయపల్లి నరహరి, నీల నర్సింహులును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ సభ్యులు, రైతులు, మాజీ చైర్మెన్ తోట సత్తయ్య సెక్రటరీ దేవనపల్లి గణేష్, ఎడ్ల ఇంద్రారెడ్డి, ప్యాట మల్లేశం, చిగుర్ల అంజయ్య పిట్టల పోషయ్య, నీల నర్సింహులు, ఎడ్ల అచితనందరెడ్డి, దేవి నర్సింహులు, చింత్తిగారి అంజయ్య ఇతరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

మండలంలోని కొరటికల్ గ్రామంలోనిజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తేరా ప్రతాప్‌రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ప్రతాప్‌రెడ్డి దంపతులను ఉపాధ్యాయులు, యువకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మెన్ మొలుగురి సత్యలక్ష్మి,ఉపాధ్యాయులు డి.వెంకన్న, సిహెచ్.స్వామి, బి.రవి, వరప్రసాద్,శ్రీనివాసచారి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

జూలై 3న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూలై 3న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, ఎంపీడీవో నిరంజన్ వలి తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

జూలై 1న ప్రత్యేక పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జూలై 1న మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రైతులకు రైతుబంధు అందించే అందుకోసం ప్రత్యేక సమావేశంలో రైతుల నుంచి తగు సలహాలు, సూచనలను స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు యాస కిరణ్‌రెడ్డి, పాశం పావని తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం పాటను ఆపాలి

- కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వేలంపాటను నేరుగా నిర్వహించడం దారుణం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మంచిర్యాల జిల్లాలో శ్రావణపల్లిలో ఉన్న బొగ్గు గనులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలంపాటలో ప్రయివేట్ రంగానికి అప్పజెప్పాలని చూస్తుందని దీనిని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గును తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేట్ సంస్థలకు బొగ్గును తవ్వడానికి అవకాశం కల్పిస్తున్నదన్నారు. మన రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం దారుణమన్నారు.సింగరేణిని ప్రయివేటీకరణ చేయబోమని బూటకపు మాటలు చెప్పి ఇప్పుడు ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేస్తే ఏమి మిగులుతుందని ప్రశ్నించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలో ఉన్న రూ.6లక్షల కోట్ల విలువైన ప్రభుత్వం రంగ సంస్థలను ప్రయివేట్‌సంస్థలకు అప్పజెప్పాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. ఇందులో భాగంగానే రూ.28,747 కోట్ల విలువైన గనులను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వాలని చూస్తుందన్నారు.ఈ పదేండ్ల కాలంలో 200 పైగా గనులను ప్రయివేట్‌సంస్థలకు అప్పజెప్పిందన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది శాసనసభ్యులు, 8 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్న దీని మీద నోరు మెదపకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహ, బొల్లు యాదగిరి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, మాయ కృష్ణ, గంగాదేవి సైదులు, ఎండీ పాషా, బూరుగు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేష్,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్,గుండు వెంకటనర్సు, గాడి శ్రీనివాస్, బబ్రు అనిల్, వేముల భిక్షం, ర్యాకల శ్రీశైలం, లావుడియ రాజు, ఈర్లపల్లి ముత్యాలు, చింతల శివ,బందెల ఎల్లయ్య లలిత, రాగిరి కిష్టయ్య, కొండ అశోక్, హనుమంతు పాల్గొన్నారు.



గెజిటెడ్ సంతకం పేరుతో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఏరియాస్పత్రి, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం,ప్రభుత్వ పాఠశాలల్లో గెజిటెడ్ సంతకం విషయంలో అవినీతి జరుగుతుందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే గుర్తించి శిక్షించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.శనివారం ఈవిషయమై ఆయన జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో గెజిటెడ్ సంతకం కోసం పేద మధ్యతరగతి విద్యార్థులు, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలలోకి వెళితే అక్కడ పనిచేసే వాచ్‌మెన్లు, అటెండర్లు, ఇతర సిబ్బంది డబ్బులు వసూలు చేస్తూ అధికారులతో సంతకాలు చేయించి అవినీతికి పాల్పడుతున్నారు.ఒక్కొక్కరి దగ్గర నుండి రూ.200 నుండి రూ.2000 వరకు డబ్బులు వసూలు చేసి సంతకాలు చేయిస్తున్నారని తెలిపారు.ఈ విధంగా చేయడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రజలు ఒక్కో సందర్భంలో డబ్బులు ఇవ్వలేక సంతకం చేయించుకోలేక వెనక్కు తిరిగి వెళ న్నారని తె లిపారు. ప్రధానంగా జిల్లా ఏరియాస్పత్రిలో ఈ అవినీతి మరింత పెరిగిందని విమర్శించారు.కుల ధ్రువీకరణ పత్రం, ఆరోగ్యపత్రం, మెడికల్ ఫిట్‌నెస్ పత్రం, ఆధార్ కార్డులో పేరు నమోదు, పేరు చేర్పింపు అనేక అంశాల మీద గెజిటెడ్ అధికారి సంతకం అవసరం ఉండడం వల్ల దీనిని సొమ్ము చేసుకుని కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారన్నారు. వెంటనే స్థానిక అధికారులు వీరిపై దృష్టి పెట్టి బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని కనీసం మండలానికి ఒక అధికారిక గెజిటెడ్ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్ ,నాయకులు బబ్రు అనిల్, రియాజ్, పవన్ ఉన్నారు.



జులై 15న నేతన్న గర్జనను జయప్రదం చేయండి

- 7 నుండి 15 వరకు నేతన్న పోరుయాత్ర

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మగ్గం నడవాలి నేతన్న బతకాలి అనే నినాదంతో చేనేత వృత్తి రక్షణ కోసం , జూలై 7 నుండి 15 వరకు, నేతన్న పోరుయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. శనివారం వృత్తి సంఘాల కార్యాలయం భువనగిరిలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతకార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత, కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత పరిశ్రమకు గాని, కార్మికులకు గాని ఉపాధి,అభివృద్ధి, సంక్షేమం కోసం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు.గతంలో ఉన్న, నూలు సబ్సిడీ, నేతన్న బీమా,చేనేత కు చేయుత, పథకాలను నిలిపి వేసిందని అన్నారు. పనులు లేకఆర్థిక ఇబ్బందుల్లో, ఇప్పటివరకు 8 మంది నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీనిని బట్టి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు. సహకార సంఘాల లో కొనుగోలు చేసిన వస్త్రాలకు బకాయిలు చెల్లించలేదు. దీనితో వడ్డీల భారంతో అప్పుల్లో కూరుకు పోతున్నాయని తెలిపారు. ప్రతి ఐదేండ్లకోసారి ఎన్నికలు జరగాల్సి ఉన్నా 11ఏండ్లవుతున్నా నేటికీ నిర్వహించకపోవడం దుర్మార్గమన్నారు.. ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికుల సంక్షేమానికి 2వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి అమలు చేయాలని, ప్రతి నేతన్న కుటుంబానికి 5 లక్షల పెట్టుబడి సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పేరుకుపోయిన వస్త్రాల నిలువలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరారు. చేనేత ,కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ 'మగ్గం నడవాలి- నేతన్న బ్రతకాలి' నేతన్న పోరుయాత్ర జులై 7న సిరిసిల్లలో ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 ముఖ్యమైన కేంద్రాలు చేనేత, పవర్‌లూమ్ కేంద్రాల్లో బస్సు యాత్ర జరుగుతుందన్నారు.జూలై 15న ఇందిరాపార్క్ దగ్గర నేతన్న గర్జన చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, గౌరవ అధ్యక్షులు గోషిక స్వామి, ఉపాధ్యక్షులు కూరపాటిరాములు, సీనియర్ నాయకులు కోడి బాలనర్సయ్య, రాజేష్ పాల్గొన్నారు.



జులై 3న కలెక్టరేట్ ముందు ధర్నా

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పెన్షన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300 నుండి రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల కనిపిస్తున్న పెన్షన్లు కేంద్ర ప్రభుత్వం వాటా 2011 నుండి కేవలం రూ. 300 ఇస్తుందన్నారు. రూ. 300 బతికేది ఎట్లా? నిత్యావసర సరకుల ధరలు గడిచిన 13ఏండ్ల కాలంలో 300 రేట్లు పెరిగాయన్నారు. ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదు.సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదన్నారు.పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ రూ. 6000,వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ రూ. 4000లకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 7నెలలవుతున్నా పెన్షన్స్ పెంపు గురించి ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత పాల్గొన్నారు.



రమనేశ్వరంలో అన్నదానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శివశక్తి శిరిడి సాయి అనుగ్రహ మహాపీఠం రమనేశ్వరంలో శ్రీ రమణానంద మహర్షి 29వ ఆత్మ సాక్షాత్కార మహోత్సవంలో భాగంగా సుమా 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కాగా రామేశ్వరంలో వేలమంది భక్తులతో ధ్యానం యోగ ప్రవచనాలు మహర్షిచే నిర్వహించారు. 2000 మంది భక్తులు 2000 శివ లింగాలకు ద్వి సహస్ర ఘట్టాభిషేకం, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆలేరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్,మండల కార్యదర్శి చౌడ బోయిన కనకయ్య,మండల నాయకులు శ్రీనివాస రాజు,మాటూరుజానమ్మ, ఇరబోయినస్వామి, ఆంజనేయులు,జంగసరల, బొడ్డు ఆంజనేయులు ,దారా ఓదయ్య , పోతు ప్రవీణ్, లక్ష్మి ,చొప్పరి మంజుల, భాగ్యమ్మ, ఆలేట్ పూలమ్మ , తుమ్మ నాగమణి ,కిష్టయ్య, పేరు పైలయ్య, పల్లెటూరి ఉమా, బాల నరసమ్మ ,లక్ష్మి, మునివేగం,జహంగీర్‌బీ పాల్గొన్నారు.

పుస్తకాలను అక్రమంగా అమ్ముతున్న జేఎంజే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం జేఎంజే పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అక్రమంగా అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలుపుతూ శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా పాఠ్యపుస్తకాలను విక్రయం చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్న జేఎంజే స్కూల్ యాజమాన్యం ఆలేరు పట్టణంలోని మార్కెట్‌లో రూ.500 నుండి రూ.600 విక్రయించే పాఠ్యపుస్తకాలను సదరు యాజమాన్యం రూ.1000 అమ్ముతుందన్నారు.బీసీ కాలనీలో మెయిన్ రోడ్డుపై అద్దె భవనంలో పాఠ్య పుస్తకాల వ్యాపారం చేస్తున్నప్పటికీ, సంబంధిత విద్యాధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. జిల్లా విద్యాధికారికి సమాచార ఇచ్చినప్పటికీ స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఆలేరు ఎంఈఓకి సమాచారం ఇవ్వమని కోరగా ఆలేరు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ కి ఫోన్లో విషయం తెలుపగా పాఠ్యపుస్తకాలు అమ్మడం మాకు తెలియదని,అవి ఏ స్కూలుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మాకు తెలియదని, మేము ఏమి చేయలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని విమర్శించారు. పాఠ్యపుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్‌లు, స్కూల్ యాజమాన్యం విక్రయించొద్దని, విద్యా ర్థులు తల్లిదండ్రులు తమకు తోచిన వారి దగ్గర కొనుగోలు చేసుకునే హక్కు ఉందని చట్టం చెబుతున్నప్పటికీ, విద్యాధికారుల కనుసన్నల్లోనే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిలువు దోపిడీ జరుగుతుందని విమర్శించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్,ఆలేరు మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్ ఉన్నారు.



రామాజిపేట పాలసంఘం చైర్మెన్‌గా దశరథ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట శనివారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సహాయక సంఘం ఎన్నికల్లో సంఘం నూతన చైర్మెన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన జాగిల్లపురం దశరథను డైరెక్టర్ల ందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్లూరి శిరీష శంకర్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, మక్కలనాథం నూతన పాల సంఘం డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రామాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు, పాలసంఘం డైరెక్టర్లు, సభ్యులు, సిబ్బంది, వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి లెనినిజంతోనే సాధ్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రపంచ స్థితిగతులను మార్చి కార్మికులకు, పేద ప్రజలకు సమాన హక్కులు దక్కాలంటే లేని నిజంతోనే సాధ్యమని వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్ అన్నారు.ఆలేరు మండల కేంద్రంలో శనివారం డీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర రాజకీయ శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ జీవిత చరిత్ర అనే అంశంపై ఎన్ వేణుగోపాల్ వీక్షణం పత్రిక ఎడిటర్ వివరించారు. లెనిన్ తాను కార్మికుల కోసం కార్మిక హక్కుల కోసం నిరంతరం శ్రమించాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షవర్గంగా గౌని ఐలయ్య, జి.అనురాధ వ్యవహరించారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.గోవర్ధన్ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మామిడాల భిక్షపతి, నాయకులు జె.సీతారామయ్య,జడ సత్యనారాయణ, గిరి, మామిడాలసోమయ్య, కల్లెపు అడవయ్య, గడం నాగరాజ్, ఇక్కిరిసహదేవ్, మాజీ సర్పంచ్ సమరసింహారెడ్డి, మామిడాల ప్రవీణ్,ఎం.సిద్దేశ్వర్, ఎలగందుల సిద్దులు నేరేడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటపర్తి మాధవ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటే శ్వరరావు, మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బల్ల యాదేశ్, ఉపాధ్యక్షులు బింగి రాజు, బింగి రమేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిలె మహేందర్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, సిలువేరు బాలరాజు, బొంత సుధాకర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జూన్ 30 , 2024 | www.navatelangana.com

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాచకొండలోని 192,273,106 సర్వే నెంబర్లతో పాటు మండలకేంద్రంలోని 255 సర్వే నెంబర్‌లో పాత పాసుబుక్కులు, పట్టాలు కలిగి ఉన్న రైతులకు ఆన్‌లైన్ పాస్ బుక్కులు ఇప్పించాలని కోరుతూ శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులోని తన క్యాంప్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే పరిశీలనార్థం ఆర్డీవోకు ఆదేశించారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, నాయకులు ఉప్పల లింగస్వామి, మందుగల బాలకృష్ణ, రాసమల్ల యాదయ్య, ఎండి అక్బర్ అలీ,నయం షరీఫ్,ఉప్పల కృష్ణ, కొండ్రెడ్డి నర్సింహ, పలువురు రాచకొండ, నారాయణపురం రైతులు పాల్గొన్నారు.



పాడిరైతులకు సకాలంలో బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విజయడెయిరీ పరిధిలో పాల ఉత్పత్తి చేస్తున్న రైతులకు, విజయడెయిరీ సంస్థ యజమాన్యం సకాలంలో బిల్లులు చెల్లించాలని పీఏసీఎస్ డైరెక్టర్ ,కొల్లూరు పాలసంఘం చైర్మెన్ దారేది శేఖర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని రైతులు పాలఉత్పత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.పాడిపశువులకు దాణా, ఇతర ఖర్చులు అదనంగా భారం పడుతుందని తెలిపారు.రెండు నెలలకు చెందిన నాలుగుబిల్లులు రైతులకు చెల్లించాలని కోరారు. సంవత్సర కాలం నుండి విజయడెయిరీ రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించలేకపోతుందన్నారు.పాడి రైతు బిల్లులు సకాలంలో చెల్లించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ధర్నాలు, రాస్తారోకోలు చేశారన్నారు.



రామన్నపేట ఆస్పత్రిని వంద పడకలుగా మార్చాలి

- ఖాళీ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వాస్పత్రికి నూతన భవనాన్ని నిర్మించి వంద పడకల ఆస్పత్రిగా స్థాయి పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. డెబ్బై సంవత్సరాల చరిత్ర కలిగి ఆరుమండలాల పేద ప్రజలకు వైద్య సేవలందించే రామన్నపేట ప్రభుత్వాస్పత్రి శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతుందన్నారు. నిత్యం మూడు వందల మంది పైచిలుకు వైద్య పరీక్షలు చేయించుకోవడానికి రోగులు వస్తున్నారని, ఓపీ నమోదు ఉంటుందన్నారు. 24 మంది డాక్టర్లు ఉండాల్సిన హాస్పిటల్లో ముగ్గురు మాత్రమే ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏరియా హాస్పిటల్ అని బోర్డు పెట్టి పదేండ్లు గడుస్తున్నా 'ఎక్కడ వేసిన గొంగళి' అక్కడే చందంగా ఉందన్నారు. రామన్నపేట మండల ప్రజలకు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళి ప్రయివేటు వైద్యం చేయించుకోలేక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.నూతన భవనం కోసం శంకుస్థాపన వేసినా గత ప్రభుత్వం ప్రచారానికే పరిమితమయ్యిందని విమర్శించారు. 50 పడకల ఆస్పత్రి కాకుండా వంద పడకలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వెంటనే ఖాళీ పోస్టులు భర్తి చేయాలని,వెంటనే ప్రధాన సమస్యగా ఉన్న గైనకాలజిస్టును నియమించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం నాయకులు వనం ఉపేందర్, కూరెళ్ళ నర్సింహాచారి, గాదె నరేందర్, కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, ఆవనగంటి నగేష్, పిట్టల శ్రీనివాస్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాలా పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- వినతిపత్రం అందజేసిన పట్టణ చేనేత కార్మికులు

నవతెలంగాణ-చండూరు

చేనేత కార్మికుల సమస్యలను అన్ని విధాల పరిష్కారం అయ్యేలా చొరవ చూపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోడి శ్రీనివాస్ నేతృత్వంలో చండూరు చేనేత కార్మిక సంఘం, చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిస్) ఆధ్వర్యంలో పలువురు పట్టణ చేనేత కార్మికులు శనివారం మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన కార్మికులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రిఫ్ట్ ఫండ్ కు సంబంధించి పెండింగ్ చెక్కులు వెంటనే విడుదల అయ్యేలా ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. చేనేత మిత్ర ద్వారా నెలకు 3,000 వచ్చేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిస్)అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కర్నాటి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, రావిరాల శ్రీను, ఏలె శ్రీను,చెరుపల్లి కృష్ణ, ఏలే సుధాకర్, పున్న బిక్షమయ్య,ఏలే సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, ఏలె చంద్రశేఖర్, తిరందాసు దామోదర్, తిరందాసు ఆంజనేయులు, చిట్టిపోలు అంజయ్య జూలూరు వెంకటేశం, రావిరాల రాజు, తిరందాసు నందు, గంజిబిక్షం, చెరుపల్లి రాము, తిరందాసు భాస్కర్, గానుగు వెంకటేశం, సంగెపు మల్లేశం, చెరుపల్లి శ్రీను, జూలూరు మల్లేష్,కర్నాటి శ్రీను చెరుపల్లి రాఘవేంద్ర, కర్నాటి వెంకటేశం, చెరుపల్లి రాజు, జెల్ల నాగరాజు, గుర్రం శేఖర్,చెరుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



పాల సంఘం డైరెక్టర్ల ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

అరూర్ గ్రామంలో పాలసంఘం మదర్‌డెయిరీలో ఇద్దరు డైరెక్టర్ల పదవి కాలం ముగియడంతో శనివారం నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్‌కు చెందిన బుర్ర శ్రీశైలం, రెబ్బసు చిన్న సత్తయ్య గెలుపొందారు.ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, సుక్క ముత్యాలు, బుర్ర నర్సింహా, జినుకల మల్లేశం, జక్కిడినర్సిరెడ్డి, వేముల ఎట్టయ్య, కోడితాల కర్ణాకర్, నిలపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

సమాజంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది భావి భవిష్యత్‌కు మార్గదర్శకులుగా రూపొందించే బాధ్యత వహిస్తున్న ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం మండలంలోని జలాల్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు పెండెం నాగార్జున,గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ తూముల వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థికి విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పౌరహక్కుల దినోత్సవంతో దళితుల పట్ల వివక్ష పోవాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతి నెల నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం వంతుకు కాకుండా గ్రామాలలో పౌరులకు ఉన్న హక్కులు, సామాజికంగా వివక్షకు గురవుతున్న దళితులు, గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి కావడానికి ఉపయోగపడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో తహసీల్దార్ అధ్యక్షతన ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతినెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం చాలా శుభ పరిణామమని, ప్రభుత్వ అధికారులు ఎస్సీ వాడలకే పరిమితం చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల పెద్ద ఉపయోగం లేదన్నారు. వివక్షకు, దాడులకు, అభివృద్ధికి, విద్యకు, వైద్యానికి, ఉపాధికి దూరం ఉంటున్న దళితుల మధ్య కార్యక్రమం నిర్వహించడం వల్ల ఏం ఉపయోగమని ప్రశ్నించారు. వివక్షతను గురి చేస్తున్న ప్రజలకు వివక్షతకు గురి చేయవద్దనే అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వం ఎందుకు పౌర హక్కుల దినోత్సవాన్ని దళితవాడలకే పరిమితం చేస్తుందని ప్రశ్నించారు.దళితులు నేటికీ కొత్తరూపంలో సామాజిక వివక్షను ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల సమగ్రాభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించాలని కోరారు.కార్యక్రమాన్ని ప్రతినెలా నిర్వహించడంతో పాటు రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొనాలన్నారు. గ్రామాల్లో ఉన్న వివక్షను రూపుమాపడానికి సహపంక్తి భోజనాలు, కులాంతర వివాహాలు, దేవాలయ ప్రదేశాలు ప్రజలందరి సమక్షంలో తరచుగా చేపడుతుంటేనే ప్రజలలో మార్పు వస్తుందని, వివక్ష పోతుందన్నారు.అందుకు జిల్లా యంత్రాంగం, జిల్లా ప్రజాప్రతినిధులు తగిన బాధ్యత తీసుకొని కృషి చేయాలన్నారు.ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులలో రావాల్సిన నష్టపరిహారం తక్షణం విడుదల చేయాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం వెంటనే అందించాలని కోరారు.గ్రామ గ్రామాన చట్టాల మీద అవగాహన కల్పించడానికి నిరంతర సదస్సులు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాంపల్లి కృష్ణగౌడ్, నాయకులు పల్లెర్ల వెంకటేశ్ పాల్గొన్నారు.



ఘనంగా నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి తొలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన నివాసంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అనంతరం స్థానిక మెయిన్ సెంటర్‌లో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, వేమారపు నర్సింహులు, మాజీ ఉపసర్పంచ్ మంగినిపల్లి రాజు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సకినాల రవి, గుండగోని వెంకన్న, రావిరాల దయాకర్, గద్దపాటి నర్సింహా పాల్గొన్నారు.

దళిత బాలున్ని చిత్రహింసలు పెట్టిన వారిని అరెస్టు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామంలో 12ఏండ్ల దళిత బాలుడు బేగరి యాదగిరిని తాళ్లతో కట్టేసి కాళ్లతో తన్ని కులంపేరుతో దూషించి చిత్రహింసలకు గురిచేసిన పెత్తందారుడు రిటైర్డు ఉపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, అతని కుమారుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నార్కట్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తమ ఇంటిచెట్టుకు కాసిన జామకాయలు తెంపుకున్నాడనే నెపంతో బాలుడిని తాళ్లతో కట్టేసి కాళ్లతో తన్ని చిత్రహింసలకు గురి గురి చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆధునిక యుగంలో కూడా ఈ ఆటవిక చర్యలను ప్రభుత్వం పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. తమ కుమారుడిని చిత్రహింసలకు గురిజేసిన సదరు మధుసూదన్ రెడ్డిని పంచాయతీకి రావాలని ఆహ్వానించినందుకుగాను బాధిత దళిత కుటుంబ సభ్యులను మధుసూదన్ రెడ్డి కొడుకు వచ్చి కులంపేరుతో దూషించి నానా బూతులు తిట్టి మానసికంగా హింసించారన్నారు. ఈ ఘటన జరిగి 5రోజులు కావొస్తున్నా పోలీసులు నేటికి అరెస్ట్ చేయలేదన్నారు. ఈ ఘటనపై కేవీపీఎస్ తో పాటు సామాజిక సంఘాలు ఆందోళన పోరాటాలు చేస్తే ఏసీపీ 48 గంటల్లో అరెస్టు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అరెస్టు చేయలేదన్నారు. పోలీసులు తక్షణమే నిర్లక్ష్యాన్ని విడనాడి పెత్తందారులైన తండ్రి కొడుకులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్, శ్రీను, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి సీపీఐ(ఎం)లో చేరిక



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మోత్కూర్ మండలం ముసిపట్ల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి ఆ పార్టీని వదిలి శనివారం సీపీఐ(ఎం)లో చేరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న తరుణంలో అనేకమంది ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకొస్తున్నారని తెలిపారు.రానున్న రోజులలో ప్రజా సమస్యలను పోరుబాట ద్వారా అధ్యయనం చేసి భవిష్యత్ కార్యక్రమాలు ఉధృతం చేయడంలో పార్టీ ముందుంటుందన్నారు. జులై 1 నుండి 30 వరకు సీపీఐ(ఎం) పల్లె పల్లెకు పోరుబాట పేరుతో గ్రామాలలో పాదయాత్రలు, సమస్యల అధ్యయన యాత్రలు చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలను రూపొందిస్తుందన్నారు. పైళ్ళ యాదిరెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల కోసం చేసే పోరాటాలను, విధానాన్ని చూసి పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు.గతంలో జరిగిన పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ(ఎం) విధానం బాగా నచ్చిందన్నారు.బూర్జువా పార్టీలకు తొత్తులుగా మారకుండా ఒక విధానాన్ని ఎంచుకొని సీపీఐ(ఎం) ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, దయ్యాల నర్సింహ, సిర్పంగిస్వామి, మాయ కృష్ణ, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్, ఎండి పాషా, గద్దం వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

గ్రేస్ చిల్డ్రన్‌హోమ్‌ను సందర్శించిన జడ్జి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రిభువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత భువనగిరిలోని గ్రేస్ చిల్డ్రన్ హోమ‌న్‌ను సందర్శించారు.హోమ్‌లో వసతులలేమి, అనుమతులు వాటిని పరీక్షించి వసతుల ఏర్పాటు నిబంధనలకు అనుసరించి ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత శాఖ ద్వారా తప్పనిసరి అనుమతులు తీసుకోవాలని తెలిపి తగు సూచనలు చేసి నివేదిక సమర్పించాలని హెూమ్ నిర్వాహకులకు తెలిపారు. రాయగిరిలోని సహృదయ వయో వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి, నిర్వాహకులు తప్పని సరిగా నిబంధనలను అనుసరించాలన్నారు. నిర్ణయించిన అనుమతులు తీసుకోవాలని, దీనిపై తగిన సూచనలు ఆశ్రమ నిర్వాహకులకు ఇస్తామని, నివేదిక కూడా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు.న్యాయ సేవాధికార సంస్థ చట్టం, న్యాయ సేవలకై రూపొందించిన పథకాల అమలులో భాగంగా అన్ని బాలల సంరక్షణ హోమ్స్, వయో వృద్ధుల ఆశ్రమాలు పరిశీలించబడుతాని న్యాయమూర్తి తెలిపారు.



ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ లో "ఆదిత్య "విద్యార్థుల ప్రతిభ

- రాష్ట్ర స్థాయి 5, 9 ర్యాంక్‌లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

203-24 సంవత్సరంలో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో ఆదిత్య విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించారు. ఎస్. అనన్య 7 వ తరగతి,రాష్ట్ర స్థాయి లో 5 వ ర్యాంక్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో సాధించిన 1000 రూపాయల నగదు పారితోషికం, కే. గణేష్ రెడ్డి 10 వ తరగతి రాష్ట్ర స్థాయి లో 9 వ ర్యాంక్ సైన్స్ ఒలింపియాడ్ లో సాధించి 500 నగదు పారితోషికం గెలుపొందారు. అలాగే,ఎల్. అక్షయ 9 వ తరగతి స్టేట్ 14 ర్యాంక్ వ్యాస రచన లో ఎస్క. సుఫియా తరుణ్ణం 5 వ తరగతి,స్టేట్ 18 ర్యాంక్, మ్యాథ్స్ ఒలింపాయిడ్ లో ఎం. మహేందర్ రెడ్డి, 5 వ తరగతి స్టేట్ 20 వ ర్యాంక్, బి. భార్గవ సాయి 8 వ తరగతి స్టేట్ 23వ ర్యాంక్, సైన్స్ ఒలింపాయిడ్,లో సాధించినట్లు తెలిపారు. ఎక్సలెంట్ అవార్డులు వై. హరిప్రియ 5 వ తరగతి,(మ్యాథ్స్), జె. చైత్ర 7 వ తరగతి, (మ్యాథ్స్), వై. యశ్వంత్ కుమార్ 8 వ తరగతి,(సైన్స్), ఆర్. ఉమేష్ 9వ తరగతి,(మ్యాథ్స్), జె. అరుణ్ తేజ,(సైన్స్), 6వ తరగతి,బి. నేహా 8 వ తరగతి,(సైన్స్), బి. భవానీ 9వ తరగతి (సైన్స్), ఒలింపాయిడ్ లో గోల్డ్ మెడల్స్, వి. ప్రణతి,8 వ తరగతి (మ్యాథ్స్), ఏస్. ఉజ్వల 8 వ తరగతి (సైన్స్), ఎల్. మహేష్ 9 వ తరగతి (సైన్స్) ఒలింపాయిడ్ లో సిల్వర్ మెడల్స్, బి. వెంకట సాయి 8 వ తరగతి (మ్యాథ్స్), షేక్. జహీద్ 8 వ తరగతి (సైన్స్), సీ. హెచ్ వెన్నెల 9 వ తరగతి (సైన్స్)ఒలింపాయిడ్ లో బ్రోంజ్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ మారుతీ అమరేందర్ రెడ్డి అభినంధించి, నగదు పారితోషికం,మెడల్స్, సర్టిఫికెట్స్ ని అందచేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరోగ్యకేంద్రాలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఏరియా హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని పానగల్, మాన్యం చిలక, లైన్ వాడ , హాస్పిటల్స్ ను ఐద్వా ఆధ్వర్యంలోసర్వే చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పానగల్ అర్బన్ హాస్పిటల్ లో వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు, పాములు, తేలు రావడం జరుగుతుందన్నారు. మూడు రోజుల వరకు కూడా బురద ఉండడం వల్ల పేషెంట్లు రావడం లేదన్నారు. మాన్యం చెల్క హాస్పిటల్ కి సొంత భవనం లేదు. ఆసుపత్రికి సొంత భవనం నిర్మించాలని, పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకరే డాక్టరు ఉండడం వల్ల అందరికీ చూడకుండా ఫార్మసిస్టు మందులను ఇచ్చి పంపిస్తున్నారని పేర్కొన్నారు. లైన్ వాడ హాస్పిటల్ లో మందుల కొరత ఉందన్నారు. గ్యాస్టిక్ సంబంధించిన మందులు రెండు నెలల నుంచి లేవన్నారు. మూడు హాస్పిటల్స్ లో కూడా సిబ్బందికి వేతనాలు మూడు నెలల వరకు కూడా రావడంలేదని ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సిబ్బందికి ప్రతి నెల వేతనాలు అందించాలని, మందులు అందుబాటులో ఉంచాలని, మన్యం చెల్కా హాస్పిటల్ కు త్వరగా సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, శృతి, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన ఎంపీడీఓ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

పెదవూర ఎంపీడీఓ వర్కాల మోహన్ రెడ్డి, నిర్మల దంపతులకు శనివారం నిడమానూరు మండలం కోటమైసమ్మ గుడి సుమంగళి ఫంక్షన్ హాల్లో జరిగిన పదవీ వరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది జూన్ 30 న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఎంపీడీఓ మోహనరెడ్డి దంపతులను ఘనంగా సన్మానం చేశారు.ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు డాకు నాయక్, ఉపాధ్యక్షులు విజయ కుమార్ ఆధ్వర్యంలో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు, పూలమాలతో సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధత గా నిజాయితీగా పని చేశారని వారి శేష జీవితం సుఖ సంతోశాలతో ఉండాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, ముంతాజ్, పరమేష్, శ్యామ్ సుందర్‌రెడ్డి,నాగిరెడ్డి, అనిల్‌కుమార్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన పాండు రంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చింతపల్లి గ్రామానికి చెందిన కంచర్ల రంజిత్ రెడ్డి, శిల్ప పుత్రిక ఏలవ్య రెడ్డిమొదటి పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రం లోని రఘవేంద్ర ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనురాధ సుందర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమలనాథ ,గుడి చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి,కలసాని చంద్రశేఖర్ యాదవ్,రిక్కల రామకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, అబ్దుల్ కరీం, అనుముల కోటేష్,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ సస్పెన్షన్

- భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో వేటు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా గుర్రంపోడు డిప్యూటీ తహసీల్దార్ ఎం.డి ఫరీదుద్దీన్ ను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో కోర్టు వివాదంలో ఉన్న భూమిని అక్రమంగా మరొకరికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో బాధిత మహిళ గురువారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే విచారణ జరిపారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలడంతో బాధ్యుడైన డిప్యూటీ తహసీల్దార్ ఫరీదుద్దీన్ పై సస్పెన్షన్ వేటు పడింది. 2018లో జలగం లలితమ్మ తన పెద్ద కూతురు ఉజ్జిని కవిత చిన్న కూతురు కు ఇనుపాముల నాగమణికి ఒక్కొక్కరికి 4.18 ఎకరాల భూమిని దేవరకొండ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసింది. చిన్న కూతురు నాగమణి మ్యుటేషన్ చేయించుకో కపోవడంతో ఆ భూమి సదరు రైతు లలితమ్మ పేరు మీదనే రికార్డులో ఉంది. ఆ భూమిలో ఎకరం మిస్సింగ్ లో ఉండగా మిగతా 3.18 ఎకరాల భూమి అప్పట్లో తన తల్లి దగ్గర నుంచి కుమారుడు జలగం చంద్రశేఖర రావు కొనుగోలు చేసినట్లుగా రిజిస్ట్రేషన్ జరిగింది. తాను రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని తన ప్రమేయం లేకుండా ఆ భూమిని రెండోసారి రిజిస్ట్రేషన్ చేయడం పై కవిత కోర్టును ఆశ్రయించగా యధాతథ స్థితిలో ఉంచమని కోర్టు ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి ఆ భూమిని గత ఏడాది కళ్లెం మంజుల అనే మహిళ కొనుగోలు చేసినట్లుగా రిజిస్ట్రేషన్ జరిగింది. తిరిగి గురువారం చంద్రశేఖర రావు కుమారుడు జలగం మధుకు రిజిస్ట్రేషన్ జరిగింది. దీంతో బాధిత మహిళ ఉజ్జిని కవిత ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన కలెక్టర్ నారాయణరెడ్డి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో డిప్యూటీ తహసిల్దార్ పాత్ర ఉందని గుర్తించి సస్పెండ్ చేశారు.

నవతెలంగాణ

నమ్మదగ్గ తెలుగు దినపత్రిక

5

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

ఆదివారం | జూన్ 30, 2024 | www.navatelangana.com

ఆందోల్ మైసమ్మ హుండీ ఆదాయం రూ.10 లక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి వద్ద కొలువై ఉన్న ఆందోల్ మైసమ్మ హుండీని శనివారం లెక్కింపు జరిపారు.ఆందోల్ మైసమ్మ దేవాలయ హుండిలలో వందరోజులలో భక్తులు కానుకలుగా సమర్పించిన ఆదాయాన్ని శనివారం ఆలయ కార్య నిర్వాహణఅధికారి ఎస్.మోహన్‌బాబు పర్యవేక్షణలో లెక్కించగా రూ. 10,12,932 ఆదాయం సమకూరిందని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.మహేందర్‌కుమార్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో రెడ్‌క్రాస్ 'మొబైల్ మెడికేర్ యూనిట్' ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామంలో 60 ఏండ్లకు పైబడిన వృద్ధులకు ఉచితంగా ఈసీజీ,బీపీ,షుగర్ టెస్ట్‌లు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ చల్లాజయశ్రీ, డాక్టర్ భవాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద ప్రజలకు 'మొబైల్ మెడికేర్ యూనిట్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం లక్ష్యంగా రెడ్‌క్రాస్ కమిటీ పని చేసిందన్నారు. గ్రామంలో సుమారు 68 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ వైస్ చైర్మెన్ రెడ్డి బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్‌రెడ్డి, జిల్లా కమిటీ డైరెక్టర్లు షేక్ అమిత్-పాషా, రాంబాయి, డివిజన్ కమిటీ సభ్యులు కవిత, ఉపేందర్‌రావు, స్పందన, లావణ్య, వెంకమ్మ, సంతోష, అలాగే బీబీనగర్ మాజీ వైస్ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్, గ్రామ కార్యదర్శి సంజీవ, ఏఎన్ఎం ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రైతు భరోసా ప్రభుత్వసాయం అందేలా చూడాలి

- వాడీవేడిగా రైతు భరోసా కోసం అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పారదర్శకంగా ప్రభుత్వం రైతు భరోసా అందేలా చూడాలని మండలంలోని పలువురు రైతులు ముక్తకంఠంతో తెలిపారు. మండల కేంద్రంలో శనివారం పీఏసీఎస్ కార్యాలయం వద్ద జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతు భరోసా పథకంపై రైతు అభిప్రాయ సేకరణ చేశారు.పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం సమావేశానికి అధ్యక్షత వహించారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు వ్యవసాయం చేస్తే కూలీల బతుకుతారని,ప్రతి ఒక్క రైతు వ్యవసాయం చేస్తేనే అన్ని రకాల ఆహార పదార్థాలు అందుతాయన్నారు. రైతులకు ప్రభుత్వాలు సపోర్ట్ చేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ చేసిన భూములకు రైతుబంధు వద్దని రైతులు కోరారు. ఇక బతుకు తెరువు కోసం కచ్చితంగా దాదాపు గ్రామాలలో ఇప్పటికీ కూడా 60శాతం రైతులు వ్యవసాయం చేస్తున్నారని, రైతులకు ఎలాంటి లిమిటేషన్ వద్దన్నారు. 18 రకాల మిశ్రమ పంటలు సాగు చేయాలని ప్రభుత్వం యంత్ర సామాగ్రి అందేలా చూడాలని, రైతుకు సహకరించాలని బహుదూర్ పేటకు చెందిన రైతు వస్పరి స్వామి రైతు కోరారు. రైతులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని రైతు కోటగిరి బాలయ్య కొల్లూరు చెందిన రైతు చెప్పారు.ప్రతినిధుల భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, పటేల్‌గూడెం రైతు సుధాకర్, రైతు సత్తయ్య,తెడ్డు అంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ, డాక్టర్ మురహరి, మండల వ్యవసాయ అధికారిణి దీప్తి, పీఏసీఎస్ సీఈఓ ఇందూరి వెంకటరెడ్డి, డైరెక్టర్లు ఆరె మల్లేశం,బీసా కృష్ణంరాజు, దారేడ్డి శేఖర్‌రెడ్డి, మారుపెల్లి భిక్షపతి,నరసింహులు, కుల సిద్దులు, రాకేష్ , శాలిని, పీఏసీఎస్ సూపర్‌వైజర్లు మధు, శ్రీనివాస్‌రెడ్డి,కార్తీక్, పీఏసీఎస్ సిబ్బంది, రైతు పాల్గొన్నారు.

పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని తహసీల్దార్ ,రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా ప్రణాళికా బద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ ,మ్యు టేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని మాడ్యు ల్స్ లో దాఖలైన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేసి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులు అన్ని పది రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని కమిషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్,అదనపు కలెక్టర్ రెవెన్యు బిఎస్ .లత పాల్గొన్నారు.

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

- పట్టణంలోని విజయ హాస్పటల్ సీజ్
- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-కోదాడరూరల్,మఠంపల్లి

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. శనివారం పట్టణంలోని విజయ ఆస్పత్రికి సీజ్ చేసి ఆయన మాట్లాడారు.చివ్వెంల మండలం ఎంజీనగర్‌తండాకు చెందిన సుహాసిని మృతి ఘటనపై పట్టణంలోని విజయ హాస్పిటల్‌లో స్కానింగ్ తీసినట్లుగా గుర్తించి



హాస్పిటల్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని హాస్పిటల్ సీజ్ చేశామన్నారు.సుహాసిని మృతిపై కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని పలు హాస్పిటల్ ని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని హుజూర్‌నగర్ పట్టణంలోని కమల హాస్పిటల్, మఠంపల్లిలోని నాగేందర్ హాస్పిటల్స్‌ను సీజ్ చేశామన్నారు. రెండు కాన్పుల్లో ఆడ బిడ్డకు జన్మనిచ్చి మూడోవ కాన్పులో కూడా ఆడ బిడ్డపుడుతుందని పట్టణంలోని విజయ ఆసుపత్రిలో స్కానింగ్ ద్వారా తెలుసుకొని విజయ హాస్పిటల్‌లో అబార్షన్ చేయడానికి బేరం కుదరకపోవడంతో హుజూర్‌నగర్‌లోని కమల హాస్పిటల్‌కు బాధితులు తీసుకెళ్లారన్నారు.మఠంపల్లిలో ఉన్న నాగేందర్ హాస్పిటల్‌కు కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు.హుజూర్‌నగర్‌లోని మామిడి తోటలో అబార్షన్ చేశారన్నారు.ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి అబార్షన్ చేశారని గుర్తించినట్లు తెలిపారు. లింగ నిర్ధారణపరీక్షలు చేయడం నేరమని తెలిపారు. అలా చేస్తే ఎంత వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

వ్యాపారంగా మారిన విద్య

- ప్రయివేటు విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-హాలియా



నేటి సమాజంలో విద్య వ్యాపారంగా మారిపోయిందని, కేజీల లెక్కన విద్యను అమ్ముకుంటున్నారని, ప్రయివేటు విద్యాసంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం హాలియాలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సామాన్యులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. నాణ్యమైన విద్య పేరిట ప్రయివేటు పాఠశాలలు విచ్చల విడిగా దందా ప్రారంభించారని, వారన్నారు. పేద మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులు వారి సంపాదన పాఠశాల ఫీజుల కు సరిపోవటం లేదని వారన్నారు. ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలు వివిధ రకాల పేర్లు పెట్టి,రంగురంగుల కరపత్రాలు , హోర్డింగులు, బోర్డులు, ఫ్లెక్సీలతో విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆకట్టుకుంటున్నారని, విద్యతోపాటు, పాఠశాలలో ఫీజులు, బట్టలు, బూట్లు, టై,బెల్టు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ ల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూవ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. ఎల్‌కేజీ విద్యార్థులకు 30 వేల నుండి 40 వేల పై గా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఫీజుల దందాలు అరికట్టాలని,అనుమతులు లేని పాఠశాలలపై, అర్హత లేని ఉపాధ్యాయులతో నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున, దొరేపల్లి మల్లయ్య,మేకల వెంకన్న, జీవన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రామానంద తీర్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- శిక్షణాధికారి డాక్టర్ ఎన్.విహారికృష్ణ

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ సంస్థ అందిస్తున్న సాంకేతిక శిక్షణా పరిజ్ఞానాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రామానంద తీర్థ ట్రేనింగ్ అధికారి డాక్టర్ ఎన్ విహారి కృష్ణ కోరారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సహకారంతో స్వామి రామానంద తీర్థ సంస్థలో 15 రకాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాలు నడుస్తున్నాయన్నారు.18 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు జులై 08 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సుమారు 6 మాసాల పాటు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్, భోజన వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ ముగిసిన వెంటనే ప్లేస్‌మెంట్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శిక్షణ పొందిన నిరుద్యోగ యువతీ యువకులు రూపాయలు రూ.12 వేల నుండి రూ.18 వేల వరకు వేతనం పొందవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ధీన్ దయాల్ ఉద్యోగ్ కౌన్సిల్ యోజన, మేధా చారిటబుల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలు పొందిన యువతీ యువకులు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచు కోవాలని సూచించారు. సాయి యాదాద్రి సేవాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతీ యువకులను చైతన్యం చేసి, రామానంద తీర్థ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ పరిజ్ఞానాన్ని విస్తృత పరుస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా డైరెక్టర్ కొడారి వెంకటేష్, రామానంద తీర్థ మీడియా ఇంచార్జీ వై.ఎస్ చక్రవర్తి, ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, యాదాద్రి సేవాశ్రమం డైరెక్టర్లు లింగం, రాజశేఖర్ పాల్గొన్నారు.

వార్డెన్ లక్ష్మారెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమల గిరి సాగర్ మండల కేంద్రం లోని గిరిజన వసతి గృహ వార్డెన్ ,జిల్లా ఎటిడిఓ, కడారు లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం నియోజకవర్గం లోని హస్టల్ వార్డెన్లు, గిరిజన సంఘం నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, గ్రామస్తులు వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు, ఆనందోత్సవాల మధ్య శనివారం పూల బుకేలు , శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ర్యాంక్ లు సాధించి వసతి గృహ పేరు జిల్లా స్థాయిలో తీసుక రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డన్లు కొళ్ల బాలకృష్ణ, శ్రీనివాసులు, రమేష్, వేంకట కృష్ణ, లక్ష్మన్, వెంకటేశ్వర్లు, చిన్న సైదా,వీరస్వామి ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్,గ్రేట్ వే స్కూల్ ప్రిన్సి పాల్ బ్రహ్మాచారి, గిరిజన సంఘం నాయకులు కొర్ర శంకర్ నాయక్, అంగోతు బాలు నాయక్,పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

నవతెలంగాణ-చివ్వెంల

సమాజంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది భావి భవిష్యత్తుకు మార్గదర్శకులుగా రూపొందించే బాధ్యత వహిస్తున్న ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కళారాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ప్రధానోపాధ్యాయులు తీకుల్ల సాయిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిషత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవ నియమైన పాత్ర ఉంటుందన్నారు. సాయిరెడ్డి ఉపాధ్యాయ సంఘం ద్వారా అనేక సమస్యలపై పోరాటం చేశారని గుర్తుచేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం సాయిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 40 సంవత్సరాల పాటు ఇష్టంతో పని చేశానని చెప్పారు. విద్యార్థులకు తన సొంత డబ్బులతో పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, డేగ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చింతపల్లి



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌కు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)కు వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని, మోడల్ స్కూల్ నుండి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. తక్షణమే డిపో మేనేజర్ కు ఫోనులో సమస్య గురించి ఎమ్మెల్యే వివరించారు. సానుకూలంగా స్పందించి తప్పకుండా బస్సు అదనపు బస్సు వేస్తానని డీఎం తెలిపారు. ఈ మార్గంలో బస్సును ఉదయం 8 గంటలకు కుర్మేడ్ ఎక్స్ రోడ్ నుండి, కుర్మపల్లి, సాయి రెడ్డిగూడెం, ఎంమల్లెపల్లి, పీకే, మల్లెపల్లి, కిష్టరాయినిపల్లి, నరసింహాపురం, రాయినిగూడెం, వర్కాల, చింతపల్లి ఎక్స్ రోడ్, మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చారు.. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో ప్రిన్సిపల్ అధ్యాపకులు కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రైస్సున్నిసాబేగం, శ్రీనివాస్, వెంకన్న, గౌతం బాబు, సునీల్, ఆంజనేయులు,విజయ్ కుమార్,భార్గవ్ పాల్గొన్నారు.

శీనివాస్ మృతిపట్ల సంతాపం

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ మంత్రి,ఏపీ పిసిసి మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ అకాల మరణంపై మాజీమంత్రి ,పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన లో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి గా ,పిసిసి చీఫ్ గా చేసిన సేవలను దామోదర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం పార్టీలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. డిఎస్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మరింత ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థించారు.

'ప్రకృతి జీవనమే సుస్థిరారోగ్యం'

నవతెలంగాణ-భువనగిరి

ప్రకృతిలో మమేకమై జీవనం కొనసాగించడం వల్ల మానవ ఆరోగ్యం సుస్థిరంగా ఉంటుందని డాక్టర్ రామచంద్ర అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆరోగ్య సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జన్యుమార్పిడికారణంగాను విపరీతమైన క్రిమిసంహారక మందులను వాడడం వల్ల మనం తినే ఆహార పదార్థాలు విషతుల్యమై తత్కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయన్నారు.అమ్మే వైద్యురాలు, ఆహారమే ఔషధం, వంటగదే వైద్యశాల అన్నారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మెన్ గున్నా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కొరకు ప్రకృతి వైద్యాన్ని ఒక ఉద్యమంలాగా కొనసాగించడం కోసం ఇబ్రహీంపట్నంలో వినోబా గ్రామం ద్వారా మరియు నేలకొండపల్లి ఖమ్మంలో ప్రకృతి వైద్యశాలలు నడిపిస్తూ ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు మాటూరి అశోక్, ప్రధాన కార్యదర్శి కొత్త బాలరాజు, మహిళా అధ్యక్షురాలు సురివి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షులు ఎండి సలావుద్దీన్, యువజన అధ్యక్షులు పులి వెంకటేష్, పోతంశెట్టి మంజుల, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య అప్పారావు, మచ్చ కృష్ణగౌడ్, నాయకులు ఇమ్రాన్, కౌన్సిలర్ పంగరెక్కల స్వామి, సాయి, కొంచెం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మునగాల



మా తాతల కాలం నుండి ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించుకునేందుకు కొంతమంది తమ పై దాడులకు దిగుతున్నారని నర్సింహాపురం గ్రామానికి చెందిన కారింగుల ల క్ష్మయ్య, కారింగుల పాపయ్య, కారింగులు శ్రీను, కుక్కడపు శ్రీను,కుక్కడపు చుక్కయ్య, తెలిపారు.శనివారం వారు విలేకర్లతో మాట్లాడా రు. గ్రామానికి చెందిన కారింగుల బుచ్చమ్మ వెంకయ్య,వారి కుటుంబ సభ్యులతో కలిసి తమ భూమిపై దౌర్జన్యం చేస్తున్నారని చెప్పారు.20 రోజుల కింద ఆకుపాముల రెవెన్యూ పరిధిలోని 137 సర్వేనెంబర్ లో గల తుపాకుల బండ భూభాగం మాదే అంటూ దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అట్టి భూభాగంలోకి ఆక్రమంగా ప్రవేశించి, జెసిబి సాయంతో భూమిలో నిర్మాణం చేసి గురుకుల పాఠశాల రేకుల గదులను కూలగొట్టారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం నిర్మించిన నీటి ట్యాంకు నల్లాలను విరగ్గొట్టారని తెలిపారు. 2010లో ముకుందాపురం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త పందిరి నాగిరెడ్డికి తమ భూమి నుంచి లీజుకు చేస్తామని గుర్తుచేశారు.50 ఏండ్లుగా రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లతో ఇట్టి భూమిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నామని చెప్పారు.అన్యాయంగా పాఠశాలలోకి ప్రవేశించి దౌర్జన్యం చేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై రెవెన్యూ, పోలీసులు అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఘనంగా ఈదమ్మ తల్లి కల్యాణమహోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

ఈదమ్మ తల్లి పండుగ మహోత్సవాలలో భాగంగా ఈదమ్మ తల్లి కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా బోనాలచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆ తరువాత వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఏడుగురు గ్రామ దేవతలలో ఒకరైన ఈదమ్మ తల్లి రజకుల ఆరాధ్య దైవం రజకులు మన అందరి ఫిబ్రవరి అందించడం నిజంగా గొప్ప విషయమన్నారు.ఈ పండుగను ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకోవాలని మీకు మాకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో రఘుబాబు రత్నాపురం బలరాం, నీలం రమేష్, రత్నాపురం శ్రీశైలం, నీలం లక్ష్మీనారాయణ,బండారిశంకర్, నీలంపెంటయ్య ,నీళ్ల మంజయ్య, ముదిగొండ వెంకటేష్, సిరిపురం సత్యనారాయణ, రత్నాపురం కృష్ణ, ప్రవీణ్ మైలారం లింగం, మైలారం శ్రీనివాస్, కొంచెం బాలు, తునికి విజయ్, రత్నపురంనర్సింహ, బైండ్ల కుమారస్వామి, ఒగ్గు పాండు, రామకృష్ణ పాల్గొన్నారు.

అలకబూనిన తెలుగు తమ్ముళ్లు

- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు కనీస సమాచారం ఇవ్వలేదని ఆవేదన

నవతెలంగాణ-పాలకీడు

ఇటీవల మండల పరిధిలోని అలింగాపురం గ్రామంలో అట్టాసంగా జరిగిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి, తమకు కనీస సమాచారం ఇవ్వలేదని టీడీపీ నాయకత్వం ఆవేదన వ్యక్తం చేసింది. ఆ కార్యక్రమానికి బాధ్యత తీసుకున్న కొందరు స్థానిక నాయకులు, నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులతో నే కార్యక్రమం చేయడం బాధాకరమని, ఆ పార్టీ సీనియర్ నాయకులు ఇంజనీర్ వెంకటయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆపద కాలంలో ఉన్నప్పుడు పార్టీ అధిష్టానం ఇచ్చే ప్రతి పిలుపు ననుసరించి, అభిమానంతో పనిచేసిన మమ్ములను మరవటం ఏంటని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల గుండె చప్పుడు అని తెలిపారు. స్థానిక నాయకత్వంతో పని లేకుండానే పార్టీని నడుపుతారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవం తెస్తామని చెబుతూ, గ్రామ, మండల, స్థానిక నాయకత్వాన్ని అవమానించడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొనకంచి సైదులు, నేరేడుచర్ల మండల నాయకులు యడవల్లి వెంకటకృష్ణ చందమళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బూర్గు మహేందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సత్కార సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాపలువురు మహేందర్‌రెడ్డి అరుణదంపతులను సన్మానించారు.34 సంవత్సరాల సేవలను కొనియాడుతూ ఆదర్శంగా నిలిచారని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సట్టు జయంత, చిన్నం మహేష్,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్, సురేష్‌రెడ్డి, పెసరు లింగారెడ్డి, శ్రీధర్ శర్మ, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, చైర్మెన్ రేణుక, ఎంఈఓ జంగిటి కృష్ణ, చింతలపూరి భాస్కర్‌రెడ్డి, చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, బూరుగు భాగ్యమ్మ, బల్ల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి, బోళ్ల రాఘవరెడ్డి, ఊట్కూరు అశోక్‌గౌడ్, బత్తిని పరమేష్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండ



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ వనతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7 వేల కోట్ల రూపాయల పైచిలుకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలనీ, నిధులు ఇవ్వకపోవడం ద్వారా గత మూడు సంవత్సరాలుగా 2021-2022 విద్యా సంవత్సరంలో సగం బకాయిలు.. 2023-2024. మొత్తం బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు.దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందన్నారు . సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ , ఎనిమల్ల సాయి , కొర్ర రాంబాబు, టి నాగేందర్, ఎన్ రాంబాబు, ఆర్ పవన్, ఆర్ శివ, రమేష్, లక్ష్మణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.